# కొన్ని కొత్త పుస్తకాలు



**క్లుప్త పుస్తక పరిచయాలు:** కొన్ని కొత్త పుస్తకాలు

**నిర్వహణ:** Kinige

తొలి ప్రచురణ: కినిగె పత్రిక http://patrika.kinige.com

కాలం: డిసెంబరు 2013

శాశ్వత లింకు : http://patrika.kinige.com/?p=229

©Author.

**What can you do with this document?**

Read it!

Store this PDF on your device.

Share the link with your friends

Share this PDF with your friends via personal communication (e.g. email)

Take printouts for personal use

**What is not allowed by Owner of this document?**

Editing the document. No page to be removed or added.

Distributing to public (instead kindly share the link to Kinige given above)

Contents

కొన్ని కొత్త పుస్తకాలు ......... 4

ఈ–పుస్తకాలు ......... 4

తెలుగు వాక్యం: ......... 4

మొదటి పేజీ: ......... 4

తక్కువేమి మనకూ: ......... 5

కాలరేఖ: ......... 5

ప్రింటు పుస్తకాలు ......... 6

త్రిపుర Traits: ......... 6

లెనిన్ జీవిత కథలు: ......... 6

ఏక్ కహానీ కె తీన్ రంగ్: ......... 7

నీలాగే ఒకడుండేవాడు: ......... 7

## కొన్ని కొత్త పుస్తకాలు

Posted on డిసెంబర్ 4, 2013 by Kinige

ఈ–పుస్తకాలు

### తెలుగు వాక్యం:




రాసేవాడికి వాక్యం అవసరం. ఆ వాక్యం ఎలా పని చేస్తుందో తెలుసుకోవటం దాని చేత ఇంకా బాగా పని చేయించుకోవటానికి తోడ్పడదూ? చే.రా గా ప్రసిద్ధుడైన సాహిత్య విమర్శకుడూ, భాషా శాస్త్రవేత్త చేకూరి రామారావు తెలుగు వాక్యం వాడకానికి రాసిన మాన్యువల్ ఇది. ~ లభ్యం

### మొదటి పేజీ:




శ్రీరమణలో స్టోరీటెల్లరూ పేరడిస్టూ మిరుమిట్లు గొలుపుతూ కదం తొక్కేయటంతో, ఆయనలోని హ్యూమరిస్టూ సెటైరిస్టులు వెనకే ఉండిపోయారు. బహుశా కథా ప్రక్రియకున్న చరిష్మా, పేరడీ ప్రక్రియకున్న అరుదైనతనమూ వ్యాస ప్రక్రియకి (కాలమ్‌కి) లేకపోవటమే దీనికి కారణమేమో. నిజానికి ఆయన రచనా మూర్తిలో "మిథునం", "పేరడీలు" ఐస్బర్గ్ మొన లాంటివి మాత్రమే. "గుత్తొంకాయ్ కూరా – మానవ సంబంధాలు", "శ్రీఛానెల్", "మొదటి పేజీ", "శ్రీకాలమ్", "హాస్యజ్యోతి"... ఇలా అడుగున చాలా ఉన్నాయి.

హాస్యంలో శ్రీరమణ శైలి ప్రత్యేకం. ఆయన వాక్యాలు ఆరితేరిన హాస్యగాళ్లలాగా తాము నవ్వకుండానే మనల్ని నవ్విస్తాయి, అమాయకంగా కనిపిస్తూనే చురకలంటిస్తాయి. నవ్య వీక్లీలో ఆయన వారం వారం రాసిన సంపాదకీయాల కూర్పు ఈ పుస్తకం. హాస్యం అజీర్తి చేయదు. అందులోనూ ఇలాంటి ఆరోగ్యకరమైన హాస్యం. ఎంతైనా తీసుకోవచ్చు. ~ లభ్యం

## తక్కువేమి మనకూ:

“నిజానికి రెండు సత్యాలు లేవు. రెండు సిద్ధాంతాలకీ ఘర్షణ లేదు. ఒకే సత్యాన్ని తర్కం రెండుగా భ్రమింపజేస్తోంది.”



“అసౌకర్యం... అభద్రత... నోస్టాల్జియా... యూనిఫామ్... మన టేస్ట్... మన సౌకర్యం... అన్నీ టు బిహేవ్‌కె లే! సమస్య యూనిఫార్మిటీ, అందర్నీ మూసలోకి లాగేస్తున్న యూనిఫార్మిటీ... అసంతృప్తికి మూలకారణం అసమానత కాదు, సమానత. ఏ చిన్న వైరుధ్యమూ లేకుండా ఒకేలా ఉన్న సమానత.”

ఒక వాక్యం సమన్వయిస్తోంది, ఒక వాక్యం తిరగబడుతోంది. శ్రీవల్లీ రాధిక రచనల్లో ఇది పేరడాక్సు కాదు. మాలతీ చందూర్ మాటల్లో చెప్పాలంటే ఆమె: “ప్రాచీన సంస్కృతికి, తాత్వికతకు ఈనాటి కంప్యూటర్ వేగానికి మధ్య ఒక సమన్వయం వెతికి, ఆ సారాన్ని పాఠకులకి అందిస్తున్నారు. ~ లభ్యం

## కాలరేఖ:



ఈ పుస్తకం శేషేంద్ర శర్మ తన కవితా ప్రస్థానపు నేపథ్యంలో రాసుకున్న రాండమ్ నోట్స్‌ను ఒక చోట కూర్చి ప్రచురించిన సంకలనం. కవిత్వం చెప్పేటప్పుడు సహజంగానే వెనక్కు పోయి నిలబడిన ఆయనలోని పండితుడు ఇక్కడ వేదికెక్కి మాట్లాడతాడు. ఆయన ఎంత విస్తృతంగా చదివారో ఇక్కడ తెలుస్తుంది. ఆయన భావాల వెనక నేపథ్యం కూడా ఆవిష్కృతమౌతుంది. కవిత్వం శాస్త్రీయంగా అభ్యసించాల్సిన విషయమని స్ఫురింపజేసే పుస్తకం. ~ లభ్యం

# ప్రింటు పుస్తకాలు

## త్రిపుర Traits:




ఒక విమర్శకుడు ఒక కవి గురించి మాట్లాడేటపుడు అతణ్ణి సాహిత్యపు అల్మరాలో ఏ అరలో పెట్టాలా అని ఆలోచిస్తాడు. అదే ఒక కవి మరో కవి గురించి మాట్లాడేటపుడు నచ్చితే అల్మరాలోంచి తీసి గుండెలకు హత్తుకుంటాడు, నచ్చకపోతే మిన్నకుంటాడు. ఎందుకంటే అతనికి పరంపరతో నిమిత్తం లేదు, తన హృదయంతో తప్ప. అది మాట్లాడించినప్పుడే మాట్లాడతాడు. “No critic ever knows as much about a work of art as another artist” అంటాడు ఆల్ఫ్రెడ్ కజిన్. అలాంటి లోతైన అవగాహనతో ఒక కవి త్రిపుర గురించి మరో కవి నరేష్ నున్నా మాట్లాడుతున్నారిక్కడ: ~ లభ్యం

## లెనిన్ జీవిత కథలు:




'మన తెలుగుభాషలో బిడ్డలకోసం పుస్తకాలు తక్కువ. పిల్లల్నిగూర్చి, అత్యంత శ్రద్ధ వహించిన దేశం – ఇప్పటికీ ఒక్కటే వుంది. అదే సోవియటు రష్యా. అటువంటి సోవియటును స్థాపించి, వృద్ధిచేసిన మహాత్ముడు లెనిన్. ఆయన మనందరికీ పూజనీయుడు. ఆయనలోని మంచిగుణాలూ, మంచిభావాలూ మీరు కూడ అలవరచుకొంటే, మన మాతృదేశం మళ్ళీ ప్రపంచంలో మొదటి స్థానాన్ని సంపాదించగలదు.

లెనిన్‌కి బిడ్డలు లేరు. మన పూర్వులేమన్నారో తెలుసా? "ఉదార చరితానాం తు వసుధైవ కుటుంబకం." ఉదారచరితులకి విశ్వమంతా వారి కుటుంబమేనని దీనికర్థం. తథాస్తు. మనందరమూ మహాత్ముడైన లెనిన్‌కి బిడ్డలవంటి వాళ్ళమే, మరి. మీ బాలసంఘం అంతాచేరి, ఈ పుస్తకం చదివి, మాకు తెలుపుతారు కదూ?' – మహీధర జగన్మోహనరావు ~ లభ్యం

## ఏక్ కహానీ కె తీన్ రంగ్:




“మీ చేతుల్లో ఉన్న మూడు కథలకీ ఒక ప్రత్యేకత ఉంది. ఇవి ఫోను కథలు. అది కూడా మొబైలు ఫోను. ఒక విధంగా చెప్పాలంటే ఇవి సాహిత్యాన్ని రియలిజం నుంచి వర్చ్యువల్ రియలిజంకి తీసుకువెళ్తున్నాయని కూడా చెప్పవచ్చు. అంతేనా? అంత మాత్రమే అయితే వీటి గురించి మాట్లాడడానికి నాకేమంత ఉత్సాహముండేది కాదు. పైకి పూర్తిగా ఇప్పటి కథల్లా కనిపిస్తున్నప్పటికీ, వీటిలో కాలానికి అతీతమైన కొన్ని మూల్యాల ప్రతిపాదన వుందనిపించింది...” అంటున్నారు వాడ్రేవు చినవీరభద్రుడు ~ **లభ్యం**

## నీలాగే ఒకడుండేవాడు:



“గుర్తొస్తారు, ఒక్కో కవితా మొదలెట్టగానే, ఎవరెవరో కవులు గుర్తొస్తారు. కానీ కవిత పూర్తయ్యేసరికి మాత్రం, ఈ కవి ఒక్కడే మిగులుతాడు, ఒక అపూర్వ అనుభవాన్ని మనకి విడిచిపెడుతూ. అదే నంద కిశోర్ ప్రత్యేకత. ఇతనికి తనదైన గొంతు ఉంది, తనకు మాత్రమే సాధ్యమయ్యే శైలి ఉంది. ఇంకా, అతనికి మాత్రమే సొంతమైన కొన్ని అనుభవాలున్నాయ్. అయితే, అవి ఎలాంటివైనా, ఆ బాధనో, సంతోషాన్నో, పాఠకులకు సమర్థవంతంగా చేరవేయగల నేర్పు, ఆ విద్యలో అందరికీ దొరకని పట్టూ కూడా ఉన్నాయ్. పాఠకులను ఆదమరచనివ్వడు. పరాకుగా చదివే వాళ్ళను కూడా “ఓయ్, నిన్నే!” అని కవ్వింపుగా పిలిచి మరీ ప్రశ్నించే అతని గడుసుదనం, ఈ కవిత్వాన్ని తేలిగ్గా తీసుకోనివ్వదు. అంత తేలిగ్గా మరచిపోనివ్వదు...” అంటున్నారు మానస చామర్తి ~ **లభ్యం**

For Latest Telugu Books - Visit now:
Kinige.com